# కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

- అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి..
- ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి



బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన వారిని అభినందిస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి



పాల్గొన్న కార్యకర్తలు

భైంసా, అక్టోబర్ 31 : పదేండ్ల పాటు పేదల కోసం పని చేసిన బీఆర్‌ఎస్ పార్టీని మరోసారి ఆశీర్వదించాలని, నెల రోజులపాటు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. మంగళవారం నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని సంజీవ్‌రెడ్డి ఫ్యాక్టరీలో పట్టణ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రానున్న రోజుల్లో బూత్ స్థాయిలో కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి బీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్ని రకాల పథకాలు అమలు చేస్తున్నారనే విషయాన్ని వివరించాలని సూచించారు.

**బీఆర్‌ఎస్‌లో చేరికల జోష్**

సీఎం కేసీఆర్‌పై ఉన్న నమ్మకంతో ముథోల్ నియోజకవర్గంలోని భైంసాలో బీఆర్‌ఎస్ పార్టీలో జోరుగా చేరికలు జరుగుతున్నాయి. పట్టణంలోని ఓవైసీ నగర్, కాలనీ, కిసాన్‌గల్లీ గ్రామాలతోపాటు మోచి, రజక సంఘం నాయకులు మంగళవారం ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భైంసా పట్టణానికి చెందిన సుమారు 500 మంది ఇతర పార్టీల వారు, ఆయా కుల సంఘాల వారు చేరారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు మురళీగౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఆసిఫ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జేకే పటేల్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ఫారూఖ్ హైమద్, ప్రధాన కార్యదర్శి తోట రాము ఉన్నారు.

**మళ్లీ విఠల్‌రెడ్డిని గెలిపించాలి**

తానూర్, అక్టోబర్ 31 : పేదల పెన్నిది ముథోల్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి విఠల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కానుగంటి పోతారెడ్డి సూచించారు. మంగళవారం హంగిర్గా, దహగాం, దౌలతాబాద్ గ్రామాల్లో బీఆర్‌ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో వేర్వేరుగా ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి విఠల్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. మాజీ ఎంపీపీ బాశెట్టి రాజన్న, కోఆప్షన్ సభ్యుడు గోవింద్‌పటేల్, బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు చంద్రకాంత్‌యాదవ్, మాజీ జడ్పీటీసీ ఉత్తం బాలేరావ్, సర్పంచ్‌లు బొల్లిపెల్లి బాలాజీ, అబ్దుల్‌గనీ, అంకంవార్ సావిత్రీసాయినాథ్, బీఆర్‌ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, బండారే పోశెట్టి, దార్మోడ్ రాములు, చంద్రశేఖర్, లక్ష్మణ్, భీంపవార్, హైమద్, మౌలాఖాన్, లస్మన్న,ఆసమ్ మాధవ్,ధర్మేందర్, అటల్ దేవీదాస్, రాజారెడ్డి పాల్గొన్నారు.

**కుంటాలలో..**

కుంటాల, అక్టోబర్ 31 : మండలంలోని దౌనెల్లి, దౌనెల్లి తండా గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. మరోసారి విఠల్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కుంటాల, నర్సాపూర్ బీఆర్‌ఎస్ పార్టీ కన్వీనర్లు దత్తు, రాజేశ్వర్ జడ్పీటీసీ కొత్తపల్లి గంగామణి బుచ్చన్న, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్, గ్రామ సర్పంచ్ అహ్మద్, ప్యాక్స్ చైర్మన్ గజ్జారాం, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ముజిగే ప్రవీణ్, బామ్ని సర్పంచ్ పోశెట్టి, రైతుబంధు సమితి అధ్యక్షుడు శంకర్ గౌడ్, ఆత్మ మాజీ చైర్మన్ అశోక్ రెడ్డి, భాస్కర్, ఖదీర్, రమేశ్, రమణాగౌడ్, దోనికెన వెంకటేశ్, జుట్టు మహేందర్, తాటి మహేశ్, సబ్బిడి గజేందర్, రాకేశ్, గోనె గజ్జారాం, పురుషోత్తం, మల్లేశ్ గౌడ్, హైమద్, పాషా, సుదర్శన్ రెడ్డి, కార్యకర్తలు ఉన్నారు.

# నేరాల నియంత్రణకు సోదాలు

- పట్టణ సీఐ ఎల్ శీను



భైంసా : మాట్లాడుతున్న పట్టణ సీఐ ఎల్ శీను

భైంసా, అక్టోబర్, 31 : అసాంఘిక శక్తుల ఆటకట్టించడంతో పాటు నేరాలను నియంత్రించేందుకు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు పట్టణ సీఐ ఎల్ శీను పేర్కొన్నారు. మంగళవారం భైంసాలోని ఎన్‌బీ కాలనీలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలను కాపాడేందుకే కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. సరైన పత్రాలు లేని 59 ద్విచక్ర వాహనాలు, ఒక కారు, రెండు టాటా మ్యాజిక్‌లను స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ముథోల్ సీఐ వినోద్, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

**విట్టోలిలో..**

ముథోల్, అక్టోబర్ 31 : ప్రజల భద్రత కోసమే కార్డన్ సెర్చ్‌ను నిర్వహిస్తున్నామని సీఐ వినోద్ రెడ్డి తెలిపారు. మంగళవారం విట్టోలి గ్రామంలో సీఐ వినోద్ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్‌ను నిర్వ హించారు. అనుమతి లేని 76 ద్విచక్రవాహనా లు, 6 ఫోర్ విల్లర్ వాహనాలను సీజ్ చేసినట్లు వివరించారు. వాహన పత్రాలను ఎప్పుడు వెంబడి ఉంచుకోవాలని వాహనదారులకు సూచించారు. ప్రజలకోసమే పోలీసులు పని చేస్తు న్నారని వారి భద్రతే ముఖ్యమని పేర్కొన్నారు. ఎస్ఐ సాయికిరణ్, ఆయా మండలాల ఎస్ఐలు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడి ఎన్నిక

కుంటాల, అక్టోబర్, 31: కుంటాల బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడిగా సబ్బిడి రాకేశ్, ఉపాధ్యక్షుడిగా సట్ల వినోద్‌ను ఎన్నుకున్నట్లు పార్టీ మండల కన్వీనర్ పడకంటి దత్తు ఒక ప్రకటలో తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడు రాకేశ్ మాట్లాడుతూ గ్రామంలో పార్టీ పటిష్టతకు, ఎమ్మెల్యే బీఆర్‌ఎస్ అభ్యర్థి విఠల్ రెడ్డి గెలుపునకు కృషి చేస్తామని పేర్కొన్నారు. జడ్పీటీసీ కొత్తపల్లి గంగామణి బుచ్చన్న, సోషల్ మీడియా జిల్లా ప్రెసిడెంట్ దశరథ్, పార్టీ నాయకులు శంకర్ గౌడ్, అశోక్ రెడ్డి, వెంకటేశ్, పాపెన్ రాజేశ్వర్, చంద్రకాంత్, సట్ల గజ్జారాం, హైమద్ పాషా, అహ్మద్, ఒడ్నం అనిల్, తాటి మహేశ్వర్, గజేందర్, మల్లేశ్ గౌడ్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించండి

ముథోల్, అక్టోబర్, 31 : రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని పీఏసీఎస్ సీఈవో సాయారెడ్డి సూచించారు. విట్టోలి, బ్రహ్మణ్‌గాం గ్రామాల్లో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యాన్ని రైతులు దళారులకు అమ్మి మోసపోవద్దన్నారు. మద్దతు ధరకు ధాన్యాన్ని కేంద్రాల్లో అమ్ముకొని మద్దతు ధర పొందాలన్నారు. ఏవో భాస్కర్‌తో పాటు రైతులు తదితరులు ఉన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న డైరెక్టర్,అధికారులు

# ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవం

బాసర, అక్టోబరు 31 : బాసర ఆర్జీయూకేటీలో మంగళవారం స్టాట్యూ ఆఫ్ యూనిటీ, మాజీ ప్రధాని సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సతీశ్‌కుమార్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడు తూ సర్దార్ వల్ల భాయి పటేల్ సంస్థానాల విలీనంలో ప్రధాన పాత్ర పోషించారని పేర్కొన్నారు. అసోషియేట్ డీన్స్ సృజన్, డా. పావని, డా. విజయ్‌కుమార్, ఆధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు బీమా పత్రాల సేకరణ

కుభీర్, అక్టోబర్ 31 : ధార్ కుభీర్ గ్రామానికి చెందిన తోకల లింగన్న అనే రైతు ఇటీవల మృతి చెందాడు. దీంతో మంగళవారం నామినీగా ఉన్న లింగన్న భార్య తోకల హంసాబాయి నుంచి బీమాకు సంబంధించిన వివిధ ధ్రువీకరణ పత్రాలు, సంతకాలను ఏఈవో రమేశ్ సేకరించారు. వారం రోజుల్లోగా రూ.5 లక్షలు నామినీ బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని రమేశ్ తెలిపారు. ఈసందర్భంగా సర్పంచ్ గంగాసాగర, మాజీ సర్పంచ్ బంక ఆనంద్, గ్రామస్తులు ఉన్నారు.

# 3న ప్రజా ఆశీర్వాద సభకు తరలిరావాలి



కుభీర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఎన్నీల అనిల్, నాయకులు

కుభీర్, అక్టోబర్ 31 : ఈనెల 3న భైంసాలో కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు పార్టీ శ్రేణులు, మహిళలు, యువకులు భారీ సంఖ్యలో తరలిరావాలని బీఆర్‌ఎస్ నాయకులు కోరారు. కుభీర్‌తో పాటు రంజనీ తండా, మాలేగావ్, పార్డి(బీ), చాత, హల్దా, రంగశివుని, వీరేగావ్, బ్రహ్మేశ్వర్, మారలగొండ, జుండా తదితర గ్రామాల్లో మంగళవారం వేర్వేరుగా మండల పార్టీ అధ్యక్షుడు ఎన్నీల అనిల్, సాహెబ్‌రావు, పార్టీ మండల ఉపాధ్యక్షుడు దొడ్డికింది సాయి ప్రసాద్ రెడ్డి, తూము రాజేశ్వర్ ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం చేశారు. వైస్ ఎంపీపీ ఎస్కే మొహియుద్దీన్, సహకార సంఘం చైర్మన్ రేకుల గంగాచరణ్, శంకర్ చౌహాన్, బీ. పెంటాజీ, బొప్ప నాగలింగం, గోరేకర్ కాశీనాథ్, కదం దత్తురాం పటేల్, కూనింటి దేవేందర్, విఠాపూర్ మహిపాల్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సీపీఆర్ మనిషి బొమ్మల విరాళం

భైంసా, అక్టోబర్ 31 : భైంసా పట్టణంలోని గురుకృపా వొకేషనల్ జూనియర్ కళాశాలకు చింతల బాల్‌రాజ్ గౌడ్ వర్ధంతిని పురస్కరించుకొని కుటుంబ సభ్యులు సీపీఆర్ బొమ్మలను కళాశాలకు మంగళవారం అందించారు. ఇందులో గురుకృపా సంస్థల చైర్మన్ డా. రామకృష్ణ గౌడ్, డైరెక్టర్ ముష్కం ప్రసన్నరాణి, నితిన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉషూ పోటీలకు కోచ్ ఎంపిక



సాయికృష్ణను అభినందిస్తున్న అబ్దుల్ ఒమర్

భైంసా, అక్టోబర్ 31 : నవంబర్ 1 నుంచి 4వ తేదీ వరకు గోవాలో 37వ జాతీయ స్థాయి క్రీడల్లో ఒకటైన ఉషూ పోటీలను ఇండియన్ ఒలింపిక్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈ పోటీలకు నిర్మల్ జిల్లా భైంసా ప్రాంతానికి చెందిన శ్రీరాముల సాయికృష్ణ తెలంగాణ రాష్ట్ర ఉషూ టీం కోచ్‌గా ఎంపికయ్యారని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ఒమర్ పేర్కొన్నారు. ఇతడిని డీవైఎస్వో నాఫేఖాన్, నగేశ్, చందుల స్వామి, సతీశ్ తదితరులు అభినందించారు.

## పల్సిని మండలం చేయాలి

కుభీర్, అక్టోబర్ 31 : మండలంలోని పల్సి గ్రామాన్ని మండలకేంద్రం చేయాలని కోరుతూ బీఆర్‌ఎస్ నాయకుడు తీగెల ప్రవీణ్ సమస్యను కేటీఆర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.